క్లుప్తంగా

కోర్టు ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం



సభలో మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ జిల్లా కార్యదర్శి రత్నప్రసాద్

ఏలూరు (టూటౌన్) : ప్రస్తుత అధిక ఉష్ణోగ్రతల నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులు తీవ్ర ఉష్ణోగ్రతల నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శశికేంద్ర మోహన్ మాట్లాడుతూ ప్రస్తుత తీవ్ర ఉష్ణోగ్రతల వల్ల డీహైడ్రేషన్, సన్‌స్ట్రోక్ వంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. బీసీ, షుగర్ బాధితులు మరింత జాగ్రత్తగా ఉండాలని, ఎక్కువగా నీరు తాగాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోర్టు ఉద్యోగులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా బ్యాంక్ ఆఫ్ బరోడా వ్యాపారాభివృద్ధి సాధిస్తోందని బ్యాంక్ ఆఫ్ బరోడా గవరవరం శాఖ మేనేజర్ మెర్సీ స్వరూపారాణి అన్నారు. జాతీయ స్థాయిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరువాత బ్యాంక్ ఆఫ్ బరోడా అత్యధికంగా రూ.24 లక్షల కోట్ల పైచిలుకు వ్యాపారం పూర్తిచేసిన సందర్భంగా శనివారం గవరవరం శాఖలో సంబరాలు నిర్వహించారు. తమ బ్యాంక్‌పై ఖాతాదారులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వారికి సకాలంలో అవసరమైన సేవలను అందిస్తున్నామని స్వరూపారాణి తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది సీహెచ్ నాగరాజు, డి.ప్రియాంక, ఎం భారతి, కె.రవి, ఎం రవికాంత్, పి.శిరీష, ఎస్ సుధీర్ బాబు, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక కోటదిబ్బ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వార్షిక మరమ్మతుల నిమిత్తం ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జేపీబీ నటరాజన్ తెలిపారు. అగ్రహారం, అంబికా సెంటర్, నూ మార్కెట్ ఏరియా, తూర్పువీధి, మెయిన్ బజార్, టీచర్స్ కాలనీ, వెన్నవల్లివారి పేట, నవాబ్ పేట, సత్యనారాయణ పేట, బావిశెట్టివారి పేట, లంబాడీ పేట, బెనర్జీపేట, కెనాల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

వాడవాడలా అభివృద్ధి.. సంక్షేమానికి పెద్దపీట

- వైఎస్సార్ సీపీ హయాంలో ఏలూరు నగరం, నియోజకవర్గంలో అభివృద్ధి పరుగు
- పెద్దజెండా, చిన్నజెండా, నాపరాళ్ల వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం
- కత్తేపువీధి మసీదు ఖబరస్తాన్ మెరకకు రూ.10 లక్షలు
- వెంకన్నచెరువు సచివాలయం పరిధిలో రూ.9.89 కోట్ల డీబీటీ లబ్ధి
- నాన్ డీబీటీలో రూ.7.12 కోట్ల లబ్ధి



నాపరాళ్ల సందులో నిర్మించిన సీసీ రోడ్డు



పెద్దజెండా సందులో నిర్మించిన సీసీ రోడ్డు



కత్తేపువీధి చిన్నజెండా సందులో నిర్మించిన రోడ్డు

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ 59 నెలల పాలనలో ఏలూరు నియోజకవర్గంలో వాడవాడలా అభివృద్ధి జరిగింది. ప్రజలకు సంక్షేమ లబ్ధి చూకూరింది. ఎన్నికల మేనిఫెస్టో హామీలన్నీ అమలయ్యాయి. ఏలూరు నగరంలో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన అనంతరం సంక్షేమ అజెండాతో ప్రజలకు మేలు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని నగరంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేశారు. ప్రజలు సైతం ప్రభుత్వం మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చారని సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సీసీ రోడ్ల నిర్మాణం

ఏలూరు వన్‌టౌన్ 12వ డివిజన్ కత్తేపువీధి ప్రాంతంలో ప్రభుత్వం పలు అభివృద్ధి పనులు చేసింది. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించింది. సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, కల్వర్టులు నిర్మించారు. వీధి దీపాలు, తాగునీటి సదుపాయం కల్పించారు. గడపగడపకు మన ప్రభుత్వ నిధులు రూ.80 లక్షలు, నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.29 లక్షలు కలిసి రూ.1.9 కోట్లతో 17 సీసీ రోడ్లు, మూడు సీసీ డ్రెయినేజీలు, ఒక తాగునీటి పైపులైన్ వంటి పనులు పూర్తిచేశారు. అనేక సంవత్సరాలుగా కనీసం రోడ్డులేని పెద్దజెండా, చిన్న జెండా, నాపరాళ్ల సందులో సీసీ రోడ్లు నిర్మించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కత్తేపువీధి ముస్లిం మైనార్టీలకు సంబంధించి మసీదుకు ఉన్న ఖబరస్తాన్ మెరక చేసేందుకు ఎమ్మెల్యే నాని ప్రత్యేకంగా రూ.10 లక్షలు నిధులు కేటాయించారు.

అర్హులకు నేరుగా లబ్ధి

ఏలూరు వన్‌టౌన్ వెంకన్నచెరువు సచివాలయం పరిధిలో 12వ డివిజన్ కత్తేపువీధి తదితర ప్రాంతాల్లోని ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేశారు. అర్హుల బ్యాంకు ఖాతాల్లోకి ప్రభుత్వం పథకాల లబ్ధిని జమచేసింది. ప్రధానంగా అమ్మఒడి, వైఎస్సార్ పింఛన్ కానుక, చేయూత, ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, ఆరోగ్యశ్రీ ఇలా 25 పథకాలకు సంబంధించి రూ.9,89,83,450 వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించింది. నాన్ డీబీటీలో ఐదేళ్ల కాలంలో రూ.7,12,17,679 లబ్ధిని ప్రజలకు అందించింది. ఇంటి స్థలం, విద్యాకానుక, విద్యార్థులకు ట్యాబ్‌లు, జగనన్న తోడు, కంటివెలుగు, రేషన్ వంటి పథకాల రూపంలో ప్రజలకు మేలు చేసింది.

పేదలకు మేలు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి పేదవానికీ మంచి జరిగింది. 2019 మేనిఫెస్టోలోని హామీలన్నీ 98 శాతం అమలు చేసి చూపించారు. ప్రజలు కూడా ఈ ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి జరిగింది. రాజకీయ పార్టీలు హామీలు ఇస్తే వాటిని పక్కాగా అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

– కాపా, రఘు, మాజీ కార్పొరేటర్

నాని హయాంలో అభివృద్ధి



ఏలూరు నియోజకవర్గంలో నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే నాని కృషి చేశారు. మా కత్తేపువీధి ప్రాంతంలోనే ఎన్నడూ లేనివిధంగా నాలుగు సీసీ రోడ్లు నిర్మించారు. దీంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మాకు ఎమ్మెల్యే నాని హయాంలోనే మంచి జరిగింది.

– బండ్లమూడి సునీల్, ఎస్సీసెల్ వైస్‌ప్రెసిడెంట్, ఏలూరు

పథకాలు అందాయి



వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో మా కుటుంబంలో సంక్షేమ పథకాలు అందాయి. అమ్మఒడి, చేయూత, పింఛన్, ఇంటిస్థలం వంటి పథకాల రూపంలో లబ్ధి జరిగింది. ఐదేళ్ల కాలంలో ఎన్నికల హామీలన్నీ అమలు చేయటం సంతోషంగా ఉంది. గతంలో ఏ నాయకుడూ చేయని విధంగా సంక్షేమ పథకాలు ప్రజలు అందించారు.

– నిజాముద్దీన్, ఏలూరు కత్తేపువీధి

మహిళలకు మంచి చేశారు



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మహిళలకు మంచి చేసింది. డ్వాక్రా రుణాలు మాఫీ, కొత్తగా బ్యాంకు రుణాలు ఇచ్చారు. ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయాన్నే పింఛన్ వలంటీర్‌తో పంపించారు. మహిళల పేరుతోనే ఇంటి స్థలం కూడా ఇచ్చారు. మాకు ఈ ప్రభుత్వం ద్వారా అన్నీ అందాయి. కరోనా సమయంలోనూ మమ్మల్ని ఆదుకుంది.

– ఫాతిమా, ఏలూరు వన్‌టౌన్

'వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేస్తాం'



ఎమ్మెల్యే నానికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వలంటీర్లు

ఏలూరు టౌన్ : వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేస్తామని వలంటీర్లు పేర్కొన్నారు. ఏలూరు వన్‌టౌన్ 7వ డివిజన్ 53వ సచివాలయం పరిధిలోని 11 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. వారు రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, 7వ డివిజన్ కార్పొరేటర్ పిల్లంగోళ్ల శ్రీదేవి ఆధ్వర్యంలో ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆళ్ల నానిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సీఎం జగనన్న ప్రభుత్వంలో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు జరిగిందని, సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా లక్షలాది మంది యువతకు ఉపాధి, ఉద్యోగులు లభించాయని చెప్పారు. తమను టీడీపీ చంద్రబాబు, జనసేన పవన్ కల్యాణ్ అత్యంత దారుణంగా కించపరుస్తూ మానసికంగా వేధించారని, వారి అరాచకాలకు చెక్ పెట్టేందుకే రాజీనామా చేసి, స్వచ్ఛందంగా ప్రజలు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేందుకు, అవినీతిరహిత పాలన కోసం సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేశారని, నేరుగా ప్రజలకు సంక్షేమ లబ్ధి అందించడంలో వలంటీర్ల పాత్ర కీలకమైందని అన్నారు.

మళ్లీ ముఖ్యమంత్రి జగనన్నే

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధికారం చేపట్టడం ఖాయమని ఏలూరులో ఎమ్మెల్యేగా ఆళ్ల నాని అఖండ విజయాన్ని సాధిస్తారని వైఎస్సార్ సీపీ క్లస్టర్–3 అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు తెలిపారు. శనివారం ఏలూరు రెండో డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండో డివిజన్ కార్పొరేటర్ జున్నూరు కనక నర్సింహరావు, వీవర్స్ అసోసియేషన్ చైర్మన్ కొల్లిపాక సురేష్ తదితరులు ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓట్లేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా ఆళ్ల నాని, ఎంపీగా కారుమూరి సునీల్ కుమార్‌లను గెలిపించాలని కోరారు. టీడీపీ హయాంలో ఏలూరు నగరంలో అభివృద్ధి లేదని నేడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేసిందని వివరించారు. ప్రజా సంక్షేమం కోసం జగనన్న కావాలని ప్రజలకు తెలిపారు.

వైఎస్సార్ సీపీ విజయం ఖాయం

ఏలూరు రూరల్ : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు పీవీరావు అన్నారు. శనివారం ఏలూరు రూరల్ మండలం మాదేపల్లిలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలు అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత, పింఛన్ తదితర సంక్షేమ పథకాలతో రూ.కోట్లు లబ్ధి పొందారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డికే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని చెప్పారు. సిద్ధం సభలే ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రతిపక్షాలు చెప్పే అసత్యాలను ప్రజలు నమ్మబోరని తెలిపారు. జగన్ మరోసారి సీఎం కావడం తథ్యమన్నారు. ప్రచారంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు చైతన్య, సర్పంచ్ కొరపాటి శ్రీరామ్ ప్రభుదేవ్, ఉప సర్పంచ్ నరహరిశెట్టి రాధాకృష్ణ, జాలిపూడి సొసైటీ చైర్మన్ బొల్లిముంత రాము తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు రెండో డివిజన్‌లో ఆళ్ల నాని గెలుపు కోరుతూ ప్రచారం చేస్తున్న మంచెం మైబాబు, కనక నర్సింహరావు



మాదేపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	28	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	40	చిక్కుడు కాయలు	84
వంకాయలు (కాంతులు)	44	చామదుంపలు	44
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	04, 06
బెండకాయలు	24	కంద	64
పచ్చిమిర్చి	44	బీట్‌రూట్	34
కాకర కాయలు	36	కీరా దోస	34
బీరకాయలు	24	ఫ్రెంచ్‌బీన్స్	104
బీరకాయలు (పందిరి)	44	అల్లం	170
క్యాబేజీ	32	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	40-44	పాలకూర	10
దొండకాయలు	32	చుక్కకూర	10
బంగాళదుంపలు	32	తోటకూర	08
ఉల్లిపాయలు	25	గోంగూర	07
గోరుచిక్కుడు	30	పుదీనా	05
దోసకాయలు	20	బఠాణీ	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	32

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	05
ఏలూరు – బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.30	07
ఏలూరు – బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	08
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	27

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్ఈఎల్	21.45	4820	08
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	08
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	14
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	18
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	11
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	11
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	05
ఏలూరు –తిరుపతి	16.00	4830	23

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి



ఏలూరు టూటౌన్ పరిధిలో ఫ్లాగ్‌మార్చ్



లంకపేటలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ ప్రభాకర్


ఏలూరు టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామని ఏలూరు టూటౌన్ సీఐ ఎం.ప్రభాకర్ తెలిపారు. ఎస్పీ డి.మేరీప్రశాంతి ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం టూటౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. టూటౌన్ ఎస్సైలు షేక్ సాధిక్, షేక్ మదీనాతో కలిసి ఆయన లంకపేట, ఇజ్రాయేల్‌పేట, కుమ్మరిరేవు ప్రాంతాల్లో ప్రజలతో సమావేశాలు నిర్వహించారు. ఓటు హక్కును భయం లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మతపరమైన అంశాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఎవరూ వ్యవహరించకూడదని, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామని సీఐ ప్రభాకర్ వివరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు అబ్బయ్యచౌదరి ప్రచారం

పెదవేగి : సార్వత్రిక ఎన్నికల ప్రచారం మూడవ రోజు ఆరు గ్రామాల్లో నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు చెప్పారు. ఆదివారం ఉదయం 7.30 గంటలకు పెదవేగి మండలం కె కన్నాపురం నుంచి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని, అనంతరం వేగివాడ, తాళ్ళగోకవరంలో ప్రచార అనంతరం మధ్యాహ్న భోజన విరామం తరువాత, సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు వేగివాడ, చక్రాయిగూడెం, సీతారామపురంలో ప్రచారం నిర్వహిస్తారని జానంపేట బాబు తెలిపారు. పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజుకు అభినందనలు



విజయరాజుతో జెడ్పీటీసీ లీలానవకాంతం

దెందులూరు: చింతలపూడి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కే. విజయరాజును శనివారం జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం సత్కరించి అభినందించారు. జెడ్పీటీసీ స్వయాన చిన్నాన్న విజయరాజు, శనివారం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన సందర్భంగా ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్ ఉన్నారు.

వేగంగా ధాన్యం కొనుగోళ్లు



రైతులతో మాట్లాడుతున్న డీఏఓ అబిబ్‌బాషా

ఏలూరు రూరల్ : రైతులు పండించిన పంట మొత్తాన్ని త్వరిగతిన కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయశాఖ సంచాలకులు ఎస్‌కే అబిబ్ బాషా అన్నారు. శనివారం ఆయన ఏలూరు రూరల్ మండలం మల్కాపురంలో ధాన్యం సేకరణ, రైతు భరోసా కేంద్రంలో ధాన్యం నాణ్యత పరిశీలనా విధానాన్ని పరిశీలించారు. అనంతరం కళ్లాల్లో రైతులను కలిసి దిగుబడి, నాణ్యత విషయాలపై మాట్లాడారు. ప్రభుత్వం సాగునీటి విడుదల, విత్తనాలు పంపిణీ, ఎరువులు సరఫరాపై పక్కా ప్రణాళికతో పని చేయడం వల్లే రైతులు ఆశించిన దిగుబడి సాధించారని అబిబ్‌బాషా చెప్పారు. జిల్లాలో ధాన్యం సేకరణ వేగవంతమైందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. శివారు గ్రామాల్లో ధాన్యం సేకరించేందుకు అవసరమైన వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. బాషా వెంట సహాయ సంచాలకులు వై.సుబ్బారావు, ఏఓ ప్రవీణ్‌కుమార్, ఎంఏఓ జీవన సంధ్య, వీఏఏ వినోద్‌కుమార్ ఉన్నారు.